## టి జి జె యల్ ఎ 475 అసోసియేషన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



**చర్చ, సత్తుపల్లి:** తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్- 475 ,2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిలర్ పి. సత్యనారాయణ మరియు అసోసియేషన్ మెంబెర్స్ స్టాఫ్ పాల్గొన్నారు, అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే ప్రాక్టికల్ పరిక్షలు, థియరీ పరీక్షలుకు అందరు కష్టపడి పనిచేసి పబ్లిక్ పరిక్షలను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## హుస్నాబాద్ కోర్టు ఎదుట న్యాయవాదుల నిరసన



**చర్చ:- హుస్నాబాద్:** సిద్దిపేట కోర్టు ప్రాంగణంలో న్యాయవాది అశోక్ యాదవ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదుట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన తెలిపారు. న్యాయవాదిపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ కోర్టు విధులను బహిష్కరించారు. రెండు రోజుల క్రితం సిద్దిపేట కోర్టు ప్రాంగణంలో న్యాయవాది అశోక్ యాదవ్?పై దాడికి పాల్పడిన నిందితులపై హత్యా ప్రయత్నం కేసు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. న్యాయవాదుల భద్రతకు ప్రభుత్వం మరియు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు యాళ్ల శ్రీనివాస్ రెడ్డి, సాయిని మల్లేశం, వి.మురళీమోహన్, ఏ. బాలకిషన్, శివశంకర్, పి.దేవదాసు, దేవేందర్, సంపత్ కుమార్, అశోక్ కుమార్, జాల జ్యోతి కుమార్, భానోతు శ్రీనివాస్, సూర్య ప్రకాశ్ రెడ్డి, అరుణ్ తేజ్, శ్రీశైలం, అజయ్, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రం అందుకున్న ఆర్ఐ




**చర్చ:- కోహెడ:** ఉత్తమ రెవిన్యూ ఉద్యోగి ఆర్ ఐ సురేందర్ ని సన్మానించిన. సామాజిక కార్యకర్త, పిడిశెట్టి రాజు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం పొందిన కోహెడ రెవిన్యూ ఇన్స్పెక్టర్(ఆర్. ఐ) గడ్డం సురేందర్ ని మంగళవారం ప్రముఖ సామాజిక కార్యకర్త, కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు,తహసీల్దార్ చంద్రశేఖర్ లు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో వివిధ శాఖల్లో సమర్ధ వంతంగా విధులు నిర్వహించిన 181 మందిలో ఉత్తమ ఉద్యోగి ప్రశంసా పత్రం పొందడం గొప్ప విషయం అని ప్రతి ఉద్యోగి నీతి నిజాయితీగా పని చేసి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని రాజు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ను సత్కరించిన అంబేద్కర్ కమిటీ సభ్యులు

**- గ్రామ అభివృద్ధి కోసం కార్యాచరణ చేపట్టాలి సర్పంచ్ బలరాం**





**చర్చ, చుంచుపల్లి:** నంద తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మాలోత్ బలరాం ను అంబేద్కర్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కకరించారు. సర్పంచ్ బలరాం మాట్లాడుతూ, సత్కారానికి ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ వంటి మహోన్నతుడు లేకుండా దేశాన్ని ఊహించలేము. రాజ్యాంగమే ఈరోజు నన్ను సర్పంచ్ గా ప్రజల ముందు నిలబెట్టింది. ఆయన చూపిన బాటలోనే, పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నాను. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడం అభివృద్ధిలో ఒక భాగం మాత్రమే. ప్రాథమిక విద్య, వైద్యం, కార్యాలయాలు, కిడ్నీ సమస్యలు వంటి అనారోగ్యాలను శాశ్వతంగా తొలిగించే విధంగా ప్యూరిఫైడ్ మంచి నీటిని ప్రజలకు అందించే అభివృద్ధి కార్యక్రమాలకు కార్యచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శనగ వెంకటేశ్వర్లు రిటైర్డ్ జీఎం, తుంపురు శివ, భూక్య బిక్కులాల్, గడ్డం మాధవరావు, శనగ స్వామి, సల్లం శంకర్ , గడ్డం రాగన్ బాబు ,గడ్డం మోహన్, మేడిపల్లి లక్ష్మణ్ , బానోత్ బిచ్చు తదితరులు పాల్గొన్నారు

# అభ్యర్థులే ఖరారు కాలేదు ఎన్నికల నగారా మోగింది




**చర్చ బెల్లంపల్లి:** ఎట్టకేలకు మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. బుధవారం నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుండటంతో మున్సిపల్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఐలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. 34 వార్డులకి ఆయా పార్టీలు అభ్యర్థులను ఇంకా ఖరారు చేసుకోలేదు. ఆగమేఘాల మీద ఎన్నికల షెడ్యూల్ రానే వచ్చింది. షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు జాబితాను ఖరారు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బెల్లంపల్లి మున్సిపాలిటీలో 44,575 ఓటర్లు ఉన్నారు. ఇందులో 23,012 మంది మహిళా ఓటర్లు కాగా 21,560 మంది పురుషులు. 3 ఇతరులు (ట్రాన్స్‌జెండర్స్) ఉన్నారు.

**- టికెట్ల కోసం క్యూ..**

అధికార కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు ఆశావహులు భారీగా ఆసక్తి చూపుతున్నారు. ఒక్కో వార్డు నుంచి నలుగురు, ఐదుగురు అభ్యర్థులు టికెట్ ఆశిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామికి సవాలుగా మారింది. ఎవరికి టికెట్ ఇస్తే గెలుపు గుర్రం అవుతుందనే దానిపై ఆయన సీనియర్లతో రహస్య మంతనాలు జరుపుతున్నారు. నామినేషన్ల సమయం ఆసన్నమవడంతో ఎమ్మెల్యే కన్ఫామ్ చేసే పేర్ల కోసం అభ్యర్థులు కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారు.బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కేంద్రంగా మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఇప్పటికే ఎన్నికల సమర శంఖం పూరించారు. కాంగ్రెస్ 'బాకీ కార్డు'ను ప్రజల్లో ఎండగడుతూ.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రచారాస్త్రంగా వాడుతున్నారు. 34 వార్డుల్లోనూ గులాబీ జెండా ఎగురవేసి, చైర్మన్ పీఠాన్ని కేసీఆర్, కేటీఆర్‌లకు కానుకగా ఇవ్వాలనే లక్ష్యంతో శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. మరోవైపు బీజేపీ కూడా మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి ఆసక్తి చూపుతుంది. తమకు బలమున్న వార్డుల్లో బిజెపి తమ అభ్యర్థులను పోటీలోకి దింపనుంది. సిపిఐ పార్టీ అధికార పార్టీతో పొత్తు విషయమై ఇంకా సంప్రదింపులు జరగలేదు. సీట్ల పంపకాలు ఎలా ఉంటాయనేది ఇప్పుడే చెప్పలేం. మరో వామపక్ష పార్టీ సిపిఎం మాత్రం ఒంటరి గా ఎన్నికల్లో పోటీ చేయనుంది.


# ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామాలలో తగలబెడుతున్న మున్సిపాలిటీ సిబ్బంది

**- చెత్త దహనం నిలిపివేయాలని మున్సిపల్ వాహనాలను అడ్డుకున్న కాలనీ వాసులు**



**చర్చ, పాల్వంచ:** పాల్వంచ మండలం లోని ఎర్రగుంట, సలగుడెం, మలగూడెం, జగ్గు తండా కాలనీ వాసులు మున్సిపాలిటీ చెత్త వాహనాలను మంగళవారం అడ్డుకుని ఆందోళనకు దిగారు. తమ నివాస ప్రాంతంలో డంపింగ్ చేసిన చెత్తను కాల్చడం వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతోందని, దట్టమైన పొగ కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.
చెత్త దహనం వల్ల గాలి కాలుష్యం విపరీతంగా పెరిగి, దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కంటి మంటలు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని కాలనీ వాసులు తెలిపారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని పేద ప్రజలు నివసించే ఈ ప్రాంతంలో ఖరీదైన వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు పేర్కొన్నారు.
డంపింగ్ చేసిన చెత్తను తరచూ కాల్చడం వల్ల కాలనీలో నివసిస్తున్న ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని, ఇలాగే కొనసాగితే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే చెత్త దహనం నిలిపివేయాలని, నివాస ప్రాంతాలకు దూరంగా శాస్త్రీయ పద్ధతుల్లో చెత్త నిర్వహణ చేపట్టాలని మున్సిపాలిటీ అధికారులను డిమాండ్ చేశారు.సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేవరకు మున్సిపాలిటీ వాహనాలను నిలిపివేస్తామని కాలనీ వాసులు స్పష్టం చేశారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఎక్కువగా స్వీట్లు తింటున్నారా శరీరంలో జరిగే మార్పులు ఇవే



పదే పదే స్వీట్లు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయా స్వీట్లు తినాలనే కోరిక ఎందుకు వస్తుంది ఎక్కువగా తింటే ఎలాంటి ఇబ్బ ందు లు కలుగుతాయి అనే విషయాలను ఒకసారి పరిశీలిస్తే...కొంతమందికి తీపి పదార్థాలంటే చాలా ఇష్టం. రోజూ తినే ఆహారం కంటే ఎక్కువగా స్వీట్లే కావాలనిపిస్తుంది. ఇలా స్వీట్లు తినాలనే కోరిక క్రమంగా ఒక అలవాటుగా మారుతుంది. భోజనం తర్వాతైనా, మధ్యలో చిరుతిండిగా అయినా.. సమయం ఏమిటన్నది లేకుండా తీపి తినాలనిపిస్తుంది. మొదట ఇది చిన్న విషయంగా అనిపించినా, తరచూ ఇలా జరుగుతుంటే ఆలోచించాల్సిన విషయమే. అలసటగా ఉన్నప్పుడు లేదా ఒత్తిడిలో ఉన్న ప్పుడు చాలామంది స్వీట్ల వైపు ఎక్కువగా ఆకర్షి తులవుతారు. అయితే ఎక్కువగా తింటే శరీరంపై దుష్ప్రభావాలు పడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చ రిస్తున్నారు.స్వీట్లు తినాలనే కోరిక ఎందుకు వస్తుందిఆరోగ్య నిపుణుల ప్రకారం.. స్వీట్లు తినాలనే కోరిక కేవలం రుచికి సంబంధించినది మాత్రమే కాదు. మన రోజువారీ జీవనశైలి కూడా దీనికి కారణం. సరిగా భోజనం చేయకపోవడం, ఎక్కువసేపు ఆకలితో ఉండడం, ఎక్కువగా జంక్ ఫుడ్ తినడం వల్ల ఈ కోరిక పెరుగుతుంది. అలాగే ఒత్తిడి, నిద్రలేమి, మానసిక అలసట కూడా స్వీట్లపై ఆసక్తిని పెంచుతాయి. కొంతకాలానికి ఇది అలవాటుగా మారి, స్వీట్లు లేకుండా ఉండలేనట్టు అనిపించవచ్చు.తరచూ స్వీట్లు తింటే వచ్చే సమస్యలు..ఎక్కువగా స్వీట్లు తినడం వల్ల బరువు వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపు తప్పి డయాబెటిస్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. దంత సమస్యలు, అలసట, బలహీనత వంటి సమస్యలూ రావచ్చు. కొందరిలో జీర్ణ సమస్యలు, చర్మ సమస్యలు కూడా కనిపిస్తాయి. ఈ అలవాటు ఎక్కువకాలం కొనసాగితే గుండె ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుంది.ఈ కోరికను ఎలా తగ్గించుకోవాలి స్వీట్లు తినాలనే కోరికను తగ్గించుకోవాలంటే సమతుల్యమైన ఆహారం తీసుకోవాలి. సమ యానికి భోజనం, స్నాక్స్ తినాలి. ఎక్కువసేపు ఆకలితో ఉండకూడదు. రోజూ తగినంత నీరు తాగాలి, మంచిగా నిద్రపోవాలి. ఒత్తిడిని తగ్గి ంచుకోవడానికి యోగా లేదా తేలికపాటి వ్యాయా మం చేయవచ్చు. స్వీట్లకు బదులుగా పండ్లు, డ్రై ఫ్రూట్స్ లేదా ఆరోగ్యకరమైన స్నాక్స్ ఎంచు కోవడం మంచిది. అలాగే క్రమంగా స్వీట్లు తినే పరిమాణాన్ని తగ్గిస్తే ఈ అలవాటు అదుపులోకి వస్తుంది. ఇందులోని సమాచారం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న వివరాల ఆధారంగా మీకు అందించడం జరుగుతోంది. ఇది కేవలం ప్రజల సాధారణ ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇవ్వడం జరిగింది.

# సర్పంచ్ ను సత్కరించిన అంబేద్కర్ కమిటీ సభ్యులు

**- గ్రామ అభివృద్ధి కోసం కార్యాచరణ చేపట్టాలి**

**- సర్పంచ్ బలరాం**








**చర్చ, చుంచుపల్లి:** ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి, మళ్ళీ మీరే రావాలి అనే విధంగా పంచాయతీ కి పని చేస్తా అనే నినాదంతో బరిలోకి దిగి సర్పంచ్ గా గెలిచి ప్రమాణ స్వీకారం నాటి నుండి మొదటి 50 రోజులలో, వారాలు నెలలు కాదు సంవత్సరాల గ్రామ ప్రజల విద్యుత్ స్థంభాలు - విద్యుత్ దీపాల సమస్యలను, కాలువ సమస్యలను, పైప్ లైన్ నీటి లీకేజీ వంటి సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న యువ నాయకుడైన సర్పంచ్ మాలోత్ బలరాం ను అంబేద్కర్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు.
అంబేద్కర్ కమిటీ సభ్యులు తుంపురు శివ మాట్లాడుతూ, లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేస్తే గాని పట్టించుకోని పరిస్థితి ఉన్న పంచాయతీలు ఉండగా, వాట్సాప్ లో సమస్యలను మెసేజ్ చేస్తే చాలు వెంటనే పరిష్కరిస్తున్నారు. డిజిటల్ ఇండియా గా దేశం ముందుకు సాగుతున్న క్రమంలో, గ్రామాలను డిజిటల్ గ్రామాలుగా అభివృద్ధి చేసే విధంగా ప్రజల సమస్యలను, ఫిర్యాదులను వాట్సాప్ లోనే స్వీకరించి పరిష్కరించడం అందరూ అభినందించదగ్గ విషయం. మండలంలోనే ఉత్తమ పంచాయతీగా రానున్న రోజుల్లో నందతండా పంచాయతీ నిలుస్తుందన్న గట్టి నమ్మకం కలిగిస్తున్నారు యువ నాయకుడు మాలోత్ బలరాం అని వారు చేస్తున్న సేవలను కొనియాడారు. సర్పంచ్ బలరాం మాట్లాడుతూ,సత్కారానికి ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ వంటి మహోన్నతుడు లేకుండా దేశాన్ని ఊహించలేము. రాజ్యాంగమే ఈరోజు నన్ను సర్పంచ్ గా ప్రజల ముందు నిలబెట్టింది. ఆయన చూపిన బాటలోనే, పంచాయతీ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష ్కరించే ప్రయత్నం చేస్తున్నాను. గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించడం అభివృద్ధిలో ఒక భాగం మాత్రమే. ప్రాథమిక విద్య, వైద్యం, కార్యాలయాలు, కిడ్నీ సమస్యలు వంటి అనారోగ్యాలను శాశ్వతంగా తొలిగించే విధంగా ప్యూరిఫైడ్ మంచి నీటిని ప్రజలకు అందించే అభివృద్ధి కార్యక్రమాలకు కార్యచరణ చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శనగ వెంకటేశ్వర్లు రిటైర్డ్ జిఎం, తుంపురు శివ, భూక్య బిక్కులాల్, గడ్డం మాధవరావు, శనగ స్వామి, సల్లం శంకర్ , గడ్డం రాగన్ బాబు ,గడ్డం మోహన్, మేడిపల్లి లక్ష్మణ్ , బానోత్ బిచ్చు తదితరులు పాల్గొన్నారు

